## ప్రలోభాలకు ఆశపడకుండా ఓటు వేయాలి

◆ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, నవంబర్ 25: కులమత బేధ భావాలు లేకుండా ప్రలోభాలకు ఆశపడకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. శనివారం ఐడీవోసీ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులతో కలిసి నా ఓటును తప్పకుండా వేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను ఒకరు మరో ప్రతి మందికి వివరించాలన్నారు. అలాగే సమాజంలో ఉన్నత ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు కూడా ఓటు విలువపై ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. వనపర్తి నియోజకవర్గం గత ఎన్నికల్లో 81శాతం పోలింగ్ జరిగిందని, ఈసారి 90శాతానికి పెంచేవిధంగా ప్రతిఒక్కరూ తమ ఓటును వేయాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కుల, మత, జాతి బేధం చూడకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వ్యక్తికి ధైర్యంగా ఓటు వేసేందుకు ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, జెడ్పీ డిప్యూటీ సీఈవో రామరామేశ్వర్‌రెడ్డి, డీపీఆర్వో సీతారాం, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఈవీఎం వేర్‌హౌస్ తనిఖీ


జిల్లా కేంద్రంలోని ఈవీఎం వేర్‌హౌస్‌ను శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావుతో కలిసి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తనిఖీలో భాగంగా ఈవీఎం వేర్ హౌస్‌ను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో తెరిచి తనిఖీ చేశామని, అనంతరం మళ్లీ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. కట్టుదిట్టమైన పోలీస్ భద్రత మధ్య సురక్షితంగా ఉందన్నారు.

# కేసీఆర్ సర్కారుతోనే అభివృద్ధి

◆ నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

◆ మంత్రి సింగిరెడ్డి సతీమణి వాసంతి

గోపాల్‌పేట, నవంబర్ 25: కేసీఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని, వనపర్తి జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధిలో ముందు వరసలో ఉంచిన నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని సింగిరెడ్డి వాసంతి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె రేవల్లి మండలంలోని కేశంపేటలో కూతురు తేజశ్విని, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలపై గ్రామస్తులకు వివరిస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, జెడ్పీటీసీ భీమయ్య, సింగిల్‌విండో చైర్మన్ రఘుయాదవ్, సర్పంచు గోపాల్‌రావు, మాజీ సర్పంచ్ యశోద, ఉప సర్పంచ్ బీరమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘురామారావు, మాజీ ఎంపీపీ జాకనకిరాంరెడ్డి, వార్డుసభ్యులు రాజు, దశరథం, వెంకటేశ్, జాహంగీర్, నాయకులు సురేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాంప్రసాద్ రావు, అనురాధ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్



కేశంపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి

### ఆరు గ్యారెంటీలకు మోసపోవద్దు

వనపర్తి, నవంబర్ 25: రాష్ట్రంలో అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ మోసపూరిత గ్యారెంటీలను ప్రజల వద్దకు తీసుకొస్తుందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మంత్రి నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్ కారుగుర్తుకు బ్యాలెట్‌లో వరుసులో 2నెంబర్‌పై నొక్కాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు లెక్కపక్కా లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంక్షేమ కార్యక్రమానికి ఆచరణ సాధ్యంగా రూపొందించారన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి చేసినంత అభివృద్ధిని గత నాయకులతో బేరీజు వేసుకోవాలన్నారు. ఎన్నికల్లో మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని వనపర్తిని మరింత అభివృద్ధి పర్చుకుందామన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్స్ పుట్టపాకుల మహేశ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్, నాయకులు

# విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

◆ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా

వనపర్తి, నవంబర్ 25 : ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్‌మిశ్రా పేర్కొన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న మైక్రో అబ్జర్వర్లకు కలెక్టరేట్‌లో శనివారం మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇవ్వగా.. కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణ కోసం ఈసీఐ నిబంధనలకు అనుగుణంగా మైక్రో అబ్జర్వర్లును నియామకం చేశామన్నారు. పోలింగ్ డే ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరగ డానికి మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైందన్నారు. వనపర్తిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పీవో, ఏపీవోల విధి నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సరళిపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేలా వనపర్తిలో నిబద్ధతతో విధులు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి అధికారి కృషి చేయాలని కోరారు.

### రాజకీయ పార్టీల అభ్యర్థులు,ప్రతినిధులతో సమీక్ష

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రతినిధులు, నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా, కలెక్టర్ తేజస్ నందలాల్ కోరారు. నవంబర్ 30న ఉదయం 5:30గంటలకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ నిర్వహిస్తారని, అందువల్ల సమయానికి ఏజెంట్లు ఉండేవిధంగా చూసుకోవాలన్నా రు. ఒకవేళ సమాయానికి ఏజెంట్లు రాని పక్షంలో మైక్రో అబ్జర్వర్లు, పోలింగ్ సిబ్బంది, ఉన్న ఏజెంట్లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. పోలింగ్ రోజున 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఓటు వేసిన వారు, వేయాల్సిన వారు నేరుగా ఓటు వేసి ఇండ్లకు వెళ్లిపోవాలని సూచించారు. కమిషనింగ్ సందర్భంగా రెండు ఈవీఎంలు పాడైనందున వాటి స్థానంలో వేరేవి అమర్చేందుకు ఎన్నికల అధికారి స్ట్రాంగ్ రూం నుంచి 10 ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేసి 10 ఈవీఎంలు తీసుకున్నారు. పోలింగ్ అయ్యాక పోల్ అయిన ఈవీఎంలు చిట్యాల వద్ద ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూంలో భద్రపర్చి బందోబస్తు, సీసీ కెమెరాలు పెట్టడంతోపాటు పక్కనే పార్టీ ప్రతినిధులు ఉండి పర్యవేక్షణ చేసుకునేందుకు ఒక రూం ఏర్పాటు చేస్తామన్నారు. హోం ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించామన్నారు. నేటి నుంచి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, పోలీలు, అత్యవసర సేవల విభాగం వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వద్ద కూడా ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో మైక్రో అబ్జర్వర్ నోడల్ అధికారి అమూల్ పవార్, మాస్టర్ ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, అభ్యర్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సోమేశ్ మిశ్రా, కలెక్టర్



ఖిల్లాలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్రసాయుధ బలగాలు, పోలీసులు

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలి

ఖిల్లాఘణపురం, నవంబర్ 25: ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎస్సై శ్రీహరి మండల ప్రజలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ధైర్యంగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు పోలీసులతో కలిసి విధులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**PLOT FOR SALE**
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**KIDNY STONES**
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**LAND FOR SALE**
★ Clear Title Dry Agricultural Land Two Acres for Sale: Pothepally Village, Veldanda Mandal, Kalwakurthy Division, Nagarkurnool District. Single Payment Transaction. No Brokers, Serious Buyers with available funds may send their offer on Whatsapp. Documents will be shown to short-listed Buyer. Contact: 8712202596.
NT-95601

**HOUSE FOR SALE**
★ New House for Sale: 2BHK, Shadnagar, Bypass Road, 140 Sq.yards, Ready to move @ 46,00,000/-. Ph: 7780577647.
NT-314413

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794